ప్రజాశక్తి
బుధవారం 16 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఇసుక కోసం ఎదురుచూపు

ఇసుక తవ్వకాల కోసం టెండర్లను లాటరీలో ఖరారు చేస్తున్న జెసి భార్గవ తేజ

- వరదలతో తవ్వకాలు, నిల్వలకు అంతరాయం
- నదీగర్భంలో తీసేందుకు 4 రీచ్‌లకు టెండర్ల ఖరారు
- లాటరీ పద్ధతిలో బిడ్‌లను ఎంపిక చేసిన జెసి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఇసుక కోసం నిర్మాణదారులు, భవన నిర్మాణ కార్మికులు ఎదురుచూస్తున్నారు. గత 45 రోజులుగా జిల్లాలో ఇసుక కొరత తీవ్రంగా ఉంది. ఆగస్టు 31న కురిసిన అతిభారీ వర్షాలు, తరువాత వచ్చిన వరదల వల్ల జిల్లాలో ఇసుక కొరత ఏర్పడింది. గత 45 రోజులుగా ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణ దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఇసుక ధర లారీ రూ.30 వేలకు పైగా పలుకుతోంది. గత ప్రభుత్వంలో ఉన్న ధరల కంటే ఎక్కువగా ఉన్నాయన్న విమర్శలతో ఉచిత ఇసుక విధానం విఫలం అవుతోందని కూటమి పార్టీల నుంచే పెదవి విరుపులు కన్పిస్తున్నాయి.

బుధవారం నుంచి పలు రీచ్‌లను ప్రారంభించాలని అనుకున్నా సాధ్యపడటం లేదు. ప్రస్తుతం కృష్ణాతీరానికి వరద కొనసాగుతోంది. సగటున రోజుకు 45 నుంచి 50 వేల క్యూసెక్కులు పులిచింతల, ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల, ప్రకాశం బ్యారేజి దిగువన ఉన్న రీచ్‌ల నుంచి ఇసుక తీయడం కష్టంగా మారింది. గత నెలలో లింగాయపాలెం, తాళ్లాయపాలెం, గుండిమెడ తదితర రీచ్‌ల వద్ద ఇసుక విక్రయాలకు స్టాక్ పాయింట్‌లను ఏర్పాటు చేయగా వరదకు ఇసుక నదిలోకి కొట్టుకుపోయిందని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితులలో వరద కొనసాగుతుండటం వల్ల ఇసుక తవ్వకాలు ఎలా చేపట్టాలనే అంశంపై అధికారులు సంశయిస్తున్నారు. షెడ్యూలు ప్రకారం ఈనెల 16 కల్లా ఇసుక అందుబాటులోకి తీసుకురాలేమని అధికారులు తేల్చి చెప్పారు. వరదలు, వర్షాలు తగ్గిన తరువాత రీచ్‌లు నుంచి ఇసుకను తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో పర్యావరణ అనుమతులు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షల వల్ల అన్ని రీచ్‌లను ప్రారంభించలేకపోతున్నామని అధికారులు తెలిపారు.

ఇసుక లేకపోవడంతో నిర్మాణం రంగంలో ఉపాధికి గండిపడింది. వేలాది మంది కార్మికులకు పనులులేక

▶ 2లో

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సమస్యలను విస్మరించి తొలగింపులు

- ఎమ్మెల్యే సిఫార్సు కావాలని అధికారులు అనడం సిగ్గుచేటు
- విధుల్లోకి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం
- బాధిత ఉద్యోగులు, కార్మికుల దీక్షలో మున్సిపల్ వర్కర్స్-ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేధింపుల వైసిపి ప్రభుత్వం పోయి కూటమిలో భాగస్వామ్యమైన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కార్మికులు, ఉద్యోగుల్లో ఆనందం కొన్ని రోజులకే ఆవిరైందని ఏపీ మున్సిపల్ వర్కర్స్-ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాలరావు అన్నారు. అత్తెసరుగా ఉన్న వేతనాలు పెంచి కనీస వేతనాలు అమలు చేస్తారనే ఆశలనూ అడియాశలు చేయడమేకాగా పలువుర్ని విధుల తొలగించడంతో ఉద్యోగులు, కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపాల్టీ ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న 55 మంది ఉద్యోగులు, కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ బాధితులు చేపట్టిన నిరసన 13 రోజుకు చేరుకోగా మంగళవారం

▶ 2లో

ఇన్‌ఛార్జి మంత్రులుగా దుర్గేష్, రవి

గుంటూరుకు దుర్గేష్, పల్నాడుకు రవి, ఏలూరుకు మనోహర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఖరారు చేసిన నేపథ్యంలో గుంటూరు జిల్లాకు పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, పల్నాడు జిల్లాకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియమితు లయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన నాదెండ్ల మనోహర్‌ను ఏలూరు జిల్లాకు కేటాయించారు. మరోమంత్రి నారా లోకేష్‌ను ఏ జిల్లాకూ కేటాయించలేదు.

ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలల తరువాత ఇన్‌ఛార్జి మంత్రులను నియమించారు. ఇప్పటి వరకు జిల్లాకు చెందిన మంత్రులు వివిధ అంశాలపై సమీక్షలు చేయడం లేదు. ప్రధానంగా పల్నాడు జిల్లాకు ఇప్పటి వరకు మంత్రి లేరు. దీంతో ఇక మీదట ప్రతి అంశంలోనే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇన్‌ఛార్జి మంత్రినే సంప్రదించాల్సి ఉంది. గుంటూరు జిల్లాలో నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులుగా ఉన్నారు. నారా లోకేష్ ఇప్పటి వరకు జిల్లా వ్యవహారాలపై ఎక్కువగా దృష్టిసారించడం లేదు. ఆయన తన నియోజక వర్గంతో పాటు రాష్ట్రస్థాయి అంశాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో కందుల దుర్గేష్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఎంపిక చేయడం చర్చనీయాంశమైంది. జనసేన తరుపున ఇప్పటికే నాదెండ్ల మనోహర్ మంత్రిగా ఉండగా మళ్లీ జనసేన పార్టీకి చెందిన మంత్రి కందుల దుర్గేష్‌ను ఎంపిక చేయడం టిడిపి వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. జిల్లా అభివృద్ధి, సమీక్షల్లో ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

నాలుగు నెలలైనా కనీస చొరవ కరువు

- అంగన్‌వాడీల సమస్యలపై జాప్యం తగదు
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాలయం వద్ద ధర్నా
- పలు సమస్యల పరిష్కారానికి అధికారులు హామీ

ప్రజాశక్తి-గుంటూరు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు మంగళవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు ఎవిఎన్.కుమారి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా ఇంతవరకు అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కనీసమైన చొరవ చూపించడం లేదని, ఈ కాలంలో అనేకమార్లు సంబంధిత మంత్రులను అధికారులను పదేపదే కలిసి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవట్లేదని అన్నారు. 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం అవసరమైన జీవోలు నేటికీ విడుదల చేయలేదని, దీనివల్ల చనిపోయిన అంగన్వాడీల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు మొత్తం ఇచ్చేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. కనీస వేతనాల అమలు, బిల్లుల చెల్లింపు తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ జిల్లాలో వందల సంఖ్యలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులు భర్తీ చేయాలని కోరారు. వర్కర్ పోస్టుకు అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వటానికి అవసరమైన ప్రక్రియ పూర్తి చేసినా జిల్లా అధికారుల సంతకం కోసం దాదాపు ఏడాది నుండి ఎదురుచూడాల్సిన దయనీయమైన పరిస్థితి ఉందన్నారు. ఖాళీలు భర్తీ చేయకపోవటం వల్ల అంగన్వాడీ సెంటర్లలో వర్కరో, హెల్పరో ఎవరో ఒకరే పని చేయాల్సి వస్తోందని, దీనివల్ల సెంటర్లలో పిల్లలకు అవసరమైన ఆటపాటలు నేర్పేందుకు అవకాశం లేకుండా పోతోందని చెప్పారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎవిఎన్ కుమారి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోందని, రెండేళ్ల నుండి ఈ విషయమై అధికారులకు నివేదిస్తున్నా పరిష్కారం చేయడం లేదని విమర్శించారు. అంగన్వాడి సెంటర్లకు వంట పాత్రలు గ్యాస్ స్టవ్లు ఇచ్చి దాదాపు 10 ఏళ్లు దాటిందని, అవి పూర్తిగా పాడైపోయి అంగన్వాడీలు సొంత ఖర్చులతో వాటి స్థానంలో కొత్తవి సమకూర్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. యాప్‌ల భారం తగ్గిస్తామని గత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. యాప్‌లతో సమాచారం నమోదు

▶ 2లో

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనపై 18న ధర్నా : సిపిఎం పేజీ 8

31 వరకు నట్టల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలోని గొర్రెలు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందుల ఉచిత పంపిణీని బుధవారం నుండి 31వ తేదీ వరకూ చేపడతామని జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కె.కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పశు వైద్యశాలలకు 6,25,715 డోసుల మందులను సరఫరా చేశామని, గొర్రెలు, మేకలు పెంపకందార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇసుక కోసం ఎదురుచూపు

(మొదటి పేజీ తరువాయి)

అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో నదీ గర్భంలో ఇసుక తవ్వి స్టాక్ యార్డులకు తరలించేందుకు ఇటీవల అధికారులు టెండర్లు పిలిచారు. మున్నంగి, గుండిమెడ, బొమ్మువానిపాలెం-1, బొమ్మువానిపాలెం -2 రీచ్‌లకు టెండర్లు ఆహ్వానించగా మొత్తం 52 దరఖాస్తులు వచ్చాయి. మున్నింగికి 13, గుండిమెడకు 11, బొమ్మువానిపాలెం 13, బొమ్మువానిపాలెం-2 రీచ్‌కు 14 దరఖాస్తులు తీయగా వీటిలో అర్హత ప్రాతిపదికన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ లాటరీ పద్ధతిలో బిడ్డర్లను ఎంపిక చేశారు. మున్నంగికి సాయి భవానీ ఇన్‌ఫ్రా కంపెనీ, గుండిమెడకు సాయిభవానీ ఇన్‌ఫ్రా, బొమ్మువానిపాలెం-1కు నాగేంద్ర ఇన్‌ఫ్రా, బొమ్మువానిపాలెం-2 రీచ్‌కు గోదావరి, కృష్ణా వాటర్ వేస్ ట్రాన్స్‌పోర్టు సంస్థలు టన్ను రూ.110కు నది నుంచి బయటకు తీసుకువచ్చేందుకు టెండర్లు ఖరారు చేశారు. ఈ నాలుగు రీచ్‌లతో పాటు వరద తగ్గిన తరువాత తాళ్లాయపాలెం, లింగాయపాలెం రీచ్‌ల నుంచి ఇసుక తీయడం ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. దాదాపు 15 రోజుల పాటు ఇసుక కొరత కొనసాగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

పీడీకి వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ నాయకులు

నాలుగు నెలలైనా కనీస చొరవ కరువు

(మొదటి పేజీ తరువాయి)

చేయటంతోపాటు, అదే సమాచారాన్ని 15 రకాల రికార్డులలో నమోదు చేయాల్సి వస్తోందన్నారు.

ధర్నా అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవికి వినతిపత్రం అందచేశారు. అధికారులతో చర్చల తర్వాత కార్యాలయ పర్యవేక్షణ అధికారి మూర్తి ధర్నా శిబిరం వద్దకు వచ్చి హెల్పర్ల ప్రమోషన్ల ఫైల్‌పై అతి త్వరలో కలెక్టర్ సంతకం తీసుకొని ప్రమోషన్లు ఇస్తామని, అనంతరం ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తామని, జిల్లాలో 151 అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రస్థాయి సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. వంట పాత్రలు, గ్యాస్ కుక్కర్లు సరఫరా చేయాలన్నారు. ధర్నాలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు టి.రాధా, చిన్న వెంకాయమ్మ, ఎం.వి.సుకన్య, రత్నమంజరి, డి.విజయ కుమారి, పి.అనురాధ, శశికళ, సిఐటియు నాయకులు బి.లక్ష్మణరావు, కె.శ్రీనివాస్, వి.దుర్గారావు, ఎస్.కె.హుస్సేన్‌వలి, వై.గాంధీ రామ్మోహనరావు, ఎన్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

సజావుగా ఎల్ ఎల్ ఎం పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో మంగళవారం నుంచి ఎల్ ఎల్ ఎం రెండవ సెమిస్టర్ పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని పిజి అండ్ ప్రొఫెషనల్ కోర్సుల ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ ఎం.సుబ్బారావు తెలిపారు. పరీక్షలు రాస్తున్న విభాగాలను ఆయన సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. బుధవారం నుంచి బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు.

మన చేతుల్లోనే మన ఆరోగ్యం

పలుచోట్ల ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

ప్రజాశక్తి - వినుకొండ

గ్లోబల్ హ్యాండ్ వాష్ డే (ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం) సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ పి.పుట్టారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చేతులు శుభ్రం చేసుకోవడంలో 7 దశలను సిహెచ్ఒ రఘూన్నీ లక్ష్మి ప్రయోగాత్మకంగా వివరించారు. స్వచ్ఛభారత్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఏపీ మోడల్ స్కూల్, ఎంపీపీ స్కూల్ చీకటీగలపాలెం విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.విజయ లక్ష్మి, ఈవోపీఆర్డీ సుందరరెడ్డి, సూపరింటెంట్ రవి, అంగన్వాడీలు సుధా, కరిమూన్ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులను శుభ్రత ఎంతో అవసరమని స్వచ్ఛభారత్ నూజెండ్ల మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత సందర్భంగా నూజెండ్ల మండలంలోని ములకలూరు, పువ్వాడ పాఠశాలల్లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సుబ్బరామయ్య మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, ముఖ్యమైన సమయాల్లో చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.వి.కష్ణారావు, ఎఎన్ఎం కుమారి, ఉపాధ్యాయులు గంగాధర్ తిలక్, శ్రీనివాస్ నాయక్, గోపికృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినం సందర్భంగా పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు మంగళవారం అవగాహన కల్పించారు. హెచ్ఎం కె.సుధ మాట్లాడుతూ నులిపురుగులు రాకుండా ఉండాలంటే చేతుల శుభ్రత ముఖ్యమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎ.నీలిమ, ఎన్.అంజమ్మ, ఆశ వర్కర్ ఎన్.రాజేశ్వరి పాల్గొన్నారు.

నలుగురికి అబ్దుల్ కలాం జాతీయస్థాయి పురస్కారాలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన నలుగురు ప్రముఖులు భారతరత్న, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయస్థాయి పురస్కారాలకు ఎంపికయ్యారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులను ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు. ఈనెల 20న గుంటూరు ఎసి కళాశాలలో నిర్వహించే కార్యక్రమాలలో పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య నుంచి సమాచారం అందుకున్నట్లు పురస్కార గ్రహీతలు మురళి కాంత్ దాసరి, వేజళ్ల ఉమామహేశ్వర్, మొవ్వ సత్యనారాయణ, రావిపాటి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.

మురళికాంత్ దాసరి ప్రస్తుతం నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన బిట్స్ పిలానిలో ఎంటెక్ పూర్తిచేసి అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొంతకాలం పనిచేశారు. చిన్నారుల మానసిక వికాసంపై ఢిల్లీలో ప్రత్యేక క్షణం పొందిన ఆయన సహాయ ఆచార్యుడిగా పనిచేశారు. విద్యా రంగంలో ఎంపికైన వేజళ్ల ఉమామహేశ్వర్ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం స్వచ్ఛందంగా వేజళ్ల వెంకట సుబ్బారావు మెమోరియల్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల భవనాన్ని రూ.20 లక్షలతో నిర్మించారు. సామాజిక సేవారంగంలో ఎంపికైన మొవ్వా సత్యనారాయణ తన భార్య విజయలక్ష్మి స్మారకంగా పురపాలక సంఘ బాలికోన్నత పాఠశాలలో ఒక భవనాన్ని నిర్మించారు. పదో తరగతిలో 550 మార్కులకు పైబడి సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా రూ.5వేల చొప్పున నగదు పారితోషికాలను అందించి, ప్రోత్సహిస్తారు. ఇప్పటికీ రూ.30 లక్షల వరకు ఈ కార్యక్రమానికి ఆయన ఖర్చు చేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు రాయపాటి శివనాగేశ్వరరావు జిల్లా సైన్స్ ఆఫీసర్‌గా పని చేశారు. రిసోర్స్ పర్సన్‌గా ఇప్పటికీ కొనసాగుతున్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు మరింత చేరువ చేస్తున్నారు. ఆయన ఏర్పాటు చేసిన యూట్యూబ్ ఛానల్ ఇప్పటికి నాలుగు లక్షల మంది సబ్స్క్రైబ్ చేసుకున్నారు. వీరంతా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా పురస్కారాలను అందుకోనున్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి ప్యారి కంపెనీ గేటు సెంటర్లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నారా లోకేష్ స్ఫూర్తితో మంగళవారం నోటు పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు తెలిపారు. 180 మంది విద్యార్థులకు 540 పుస్తకాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎ.మురళి, సిహెచ్.శ్రీను, నాగేశ్వరరావు, ప్రసాద్, దుర్గారావు, కరిముల్లా, ఎస్.అలీ, డి.దాసు. అమర్, రహీం పాల్గొన్నారు.

సమస్యలను విస్మరించి తొలగింపులు

(మొదటి పేజీ తరువాయి)

13వ రోజు దీక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఉమామహేశ్వరావు

దీక్షా శిబిరాన్ని ఉమామహేశ్వరరావు, ముత్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగం కావాలంటే ఎమ్మెల్యే సిఫార్సు లెటర్ తెచ్చుకోవాలని అధికారులు చెప్పటం సిగ్గుచేటని, దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఉద్యోగులకు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. తమ ప్రభుత్వంలో రాజకీయ వేధింపులు ఉండబోవని సిఎం, డిప్యూటీ సిఎం చెబుతున్న మాటలు క్షేత్రస్థాయిలో ఏమయ్యాయని నిలదీశారు. నోటీసులు ఇవ్వకుండా, సంజాయిషీ అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండా విధుల తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో 22 మందిని, నెల్లూరు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ తొలగించారని, వేతనాలు చెల్లించకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని తిరిగి విధుల్లోకి తీసుకోకుంటే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ముత్యాలరావు మాట్లాడుతూ వైసిపికి చెందిన వారనే నెపంతో తొలగించడం దారుణమని, ఒకవైపు 'ఇది మంచి ప్రభుత్వం' అంటూ ప్రచారం చేసుకుంటూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, మున్సిపల్ కార్మికులను, ఉద్యోగులను కుట్రపూరితంగా తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ వేధింపులకు పాల్పడితే 2014లో పట్టిన గతే మళ్లీ పడుతుందని హెచ్చరించారు. కొత్త ప్రభుత్వమనే ఉద్దేశంతో పోరాటాలు చేయకుండా వేసి చూస్తుండగా ఈలోగా తొలగిపులకు పూనుకున్నారని విమర్శించారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ దీక్షలు చేసే వానిని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిసిందని, ఇటువంటి దుశ్చర్యలు మానుకోకుంటే వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. తొలగించిన వారిని సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ ఇంజనీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, బి.నాగమల్లేశ్వరి, ఎస్.రమాదేవి, మహబూబ్ సుభాని, మహబూబ్ బాషా, షేక్ సైదా, పి.రమణ, ఎ.పద్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట

రోడ్డు ప్రమాదంలో అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామానికి చెందిన కొజ్జా వెంకటేష్ (26) మృతి చెందిన సంఘటన క్రోసూరు వేల్పూరు గ్రామాల మధ్యలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట నుండి క్రోసూరు వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనం పైనున్న వెంకటేష్ ట్రాక్టర్ వెనుక బాగాన ఢీకొనడంతో అక్కడకు అక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తనపల్లి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వార్డు సచివాలయంలో ఊడిపడిన సీలింగ్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 13వ వార్డులో గల సచివాలయంలో స్లాబ్ కు దిగువ భాగాన ఉన్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ సీలింగ్ ఊడి పడింది. సోమవారం సాయంత్రం సిబ్బంది విధులు ముగించుకొని ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి సీలింగ్ మొత్తం ఊడి కింద పడింది. గతంలో కళ్యాణమండపం చాలటంలేదన్న భావనతో మొదటి అంతస్తు నిర్మించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పై అంతస్తు ను సచివాలయం కోసం ఉపయోగిస్తున్నారు. అయితే సచివాలయం మూసి ఉన్న సమయంలో ప్రమాదం జరగటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో టేబుల్స్, ఫ్యాన్లు దెబ్బతిన్నాయి.

విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత సచివాలయాన్ని పరిశీలించారు. విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళతామని ఆమె చెప్పారు.

రోడ్డు ప్రమాదం యువతి దుర్మరణం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రోడ్డు ప్రమాదం లో యువతి మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు మండలం లో చోటు చేసుకుంది. ప్రత్తిపాడు ఎస్ ఐ నాగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు టౌను అరుంధతి నగర్ కు చెందిన బాసిల పర్వీన్ (16) మంగళ వారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో తనకు పని ఉన్నది తన స్నేహితురాలిని కలిసి వస్తానని ఇంటి వద్ద నుండి స్కూటీ వేసుకుని బయలుదేరి వెళ్లింది. మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో తన కూతురికి ఫోన్ చేయగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ ఎత్తి మీ అమ్మాయికి బోయపాలెం వద్ద హైవే మీద యాక్సిడెంట్ జరిగి చనిపోయినట్లు చెప్పగా అక్కడకు వెళ్లి విచారించగా ముందుగా వెళ్తున్న కార్ అతను ఒక్కసారిగా అకస్మాత్తుగా బ్రేక్ వెయ్యటం వలన వెనుక స్కూటీ మీద వస్తున్న పర్వీన్ కార్‌ను గుద్దుకుని అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీతానగరం అక్రమ నిర్మాణం చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - తాడేపల్లి

ఈనెల 12వ తేదీ ప్రజాశక్తి జిల్లా టాబ్లెట్ లో సీతానగరంలో అక్రమ నిర్మాణం పేరిట వచ్చిన వార్త కథనంపై మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష మంగళవారం స్పందించారు. సదరు యజమానికి షోకాజ్ నోటీస్ అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - కొల్లిపర

చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా 50శాతం పైగా అతిసార, 20శాతం శ్వాస సంబంధిత వ్యాధులు నివారించవచ్చునని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకోవడం ద్వారా ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO. 695/2021

బిట్వీన్
మాదవరపు నాగలక్ష్మి మరియు వగైరాలు .... వాది
vs
శ్రీ సువర్ణభూమి డెవలపర్స్ మరియు వగైరాలు
..... ప్రతివాదులు

To,
D1. సువర్ణభూమి డెవలపర్స్, రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ మద్ది సాయికుమార్.
D2. మద్ది సాయికుమార్
D1 & D2 R/o డోర్ నెం..75-48, ఇనుప స్తంభాల మేడ, ఆర్.అగ్రహారం, గుంటూరు సిటీ మరియు, గుంటూరు జిల్లా.

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 17-10-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ : 17.10.2024

శ్రీ బి.ఎల్. చిన్నయ్య,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.
సెల్ :9848771757

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

నా క్లైంటు అయిన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ కాపురస్తుడు షేక్ సత్తార్ గారి కుమారుడు షేక్ దావూద్ గారి చేత సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది. ఏమనగా... నా క్లైంటుకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు ఇంటి దగ్గర నుండి తీసుకొని జిరాక్స్ నిమిత్తము వడ్లమూడి అడ్డరోడ్డుకు వచ్చు సమయంలో 10 /10/ 2024 న ఉదయం 11 గంటల సమయంలో పాస్‌పోర్టు జారి పోయినది. అక్కడ వెతికినప్పటికీ, చుట్టుప్రక్కల వారిని విచారించినప్పటికీ, ఇప్పటివరకు పాస్‌పోర్టు దొరకలేదు. సదరు పాస్‌పోర్టు నంబరు: **K 0651271** గా ఉన్నది. సదరు పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నంబర్లకు తెలియపరచగలరు.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు
అడ్వకేట్ మరియు నోటరీ, చేబ్రోలు.
సెల్ నెం. 99850 37928. 91216 83154.

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO.206/2022

బిట్వీన్
నల్లని సీతమ్మ .... వాది
vs
గుండా తిరుమల వెంకట పద్మనాభ స్వామి...ప్రతివాది

To,
గుండా తిరుమల వెంకట పద్మనాభ స్వామి
తండ్రి : వెంకట్రావు, R/o అచ్చంపేట గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది.18.10.2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ : 18.10.2024

శ్రీ బి.ఎల్. చిన్నయ్య,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.
సెల్ :9848771757

అపార్టుమెంటుపై నుండి పడిన విద్యుత్‌శాఖ ఉద్యోగిని మృతి

ప్రజాశక్తి- మాచర్ల

అపార్టుమెంట్‌పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి విద్యుత్ శాఖ ఉద్యోగిని మృతిచెందిన సంఘటన మంగళవారం పట్టణంలోని చోటుచేసుకుంది. స్థానిక సాగర్‌రింగ్‌రోడ్డు సమీపంలోని అఖిల అపార్టుమెంటులో నివాసముంటున్న మాచర్ల విద్యుత్‌శాఖలో సీనియర్ అసిస్టెంట్ బుట్టి నాగేంద్రమ్మ(56) 4వ ఫ్లోర్ నుంచి ప్రమాదవశాత్తు కిందకు జారిపడి మృతిచెందింది. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు బంధువులు తెలిపారు. కుమారుడు బజారు నుండి ఇంటికి వచ్చి తల్లి కోసం వెతకగా ఆమె అపార్టు వెనుక భాగంలో కింద పడిపోయి వుండటాన్ని గమనించి, కిందకు వెళ్ళి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉంది. ఆమెను ఆసుపత్రికి తరలించే సరికే ఆమె చనిపోయివుంది. గత నెలలో బాపట్ల నుండి బదిలీపై మాచర్ల కు వచ్చిన నాగేంద్రమ్మ అపార్టుమెంటులో అద్దెకు ఉంటున్నారు. నాగేంద్రమ్మకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె అమెరికా వుంటుంది. కుమారుడు ఆమెతోనే ఉంటున్నాడు. నాగేంద్రమ్మది సొంత గ్రామం మాచర్ల అని బంధువులు తెలిపారు.

బుట్టి నాగేంద్రమ్మ(ఫైల్ ఫోటో)

నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ.598/2023
ఇన్
ఎ.ఎస్.4/2024

ఊటుకూరి మల్లేశ్వరరావు (చనిపోయినందున వారసులు) ఊటుకూరి శ్యామలాదేవి మరియు వగైరాలు .....పిటీషనర్లు/అప్పిలెంట్లు
వర్సెస్
1.గొంట్లా రాధాకృష్ణయ్య (చనిపోయారు)
2. ఊటుకూరి మల్లికార్జునరావు మరియు వగైరాలు
..... రెస్పాండెంట్లు

టు,
4వ రెస్పాండెంటు
కనమర్లపూడి కృష్ణకుమారి, భర్త: యోగేశ్వరరావు
వయసు: 69 సం॥, గృహిణి,
నివాసం: హరిగారి బిల్డింగ్స్, నవతా ట్రాన్స్‌పోర్టు దగ్గర,నరసరావుపేట పట్టణం, పల్నాడు జిల్లా.
5వ రెస్పాండెంట్
యెలుగూరి శ్రీదేవి, భర్త: పురుషోత్తం,
వయసు: 58 సం॥, గృహిణి
నివాసం: పాత పోలీసు స్టేషను బజారు దగ్గర, విజయదుర్గ రోటరీ ఆయిల్ మిల్, నరసరావుపేట పట్టణం, పల్నాడు జిల్లా.

పైనెంబరు అప్పీలులోని 1వ రెస్పాండెంట్‌గొంట్లా రాధాకృష్ణయ్య చనిపోయినందున, ఆయన వారసులను అప్పీలులో చేర్చుటకు పిటీషనును పిటీషనర్లు దాఖలు చేసినందున కోర్టు వారు 09-08-2020వ తేదీన పాలించిన Abatement Orderను Set aside చేయమని పిటీషనర్లు పై నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు పలు పర్యాయములు నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణం చేత ఈ పేపరు నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 08-11-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషనను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 08-11-2024
మార్కాపురం **వి.శ్రీనివాసరావు**
పిటీషనర్లు/అప్పిలెంట్లు తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 9440510490.

నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ.597/2023
ఇన్
ఎ.ఎస్.4/2024

ఊటుకూరి మల్లేశ్వరరావు (చనిపోయినందున వారసులు) ఊటుకూరి శ్యామలాదేవి మరియు వగైరాలు .....పిటీషనర్లు/అప్పిలెంట్లు
వర్సెస్
1.గొంట్లా రాధాకృష్ణయ్య (చనిపోయారు)
2. ఊటుకూరి మల్లికార్జునరావు మరియు వగైరాలు
..... రెస్పాండెంట్లు

టు,
4వ రెస్పాండెంటు
కనమర్లపూడి కృష్ణకుమారి, భర్త: యోగేశ్వరరావు
వయసు: 69 సం ॥, గృహిణి,
నివాసం : హరిగారి బిల్డింగ్స్, నవతా ట్రాన్స్‌పోర్టు దగ్గర, నరసరావుపేట పట్టణం, పల్నాడు జిల్లా.
5వ రెస్పాండెంట్
యెలుగూరి శ్రీదేవి, భర్త: పురుషోత్తం,
వయసు: 58 సం॥, గృహిణి
నివాసం: పాత పోలీసు స్టేషను బజారు దగ్గర, విజయదుర్గ రోటరీ ఆయిల్ మిల్, నరసరావుపేట పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబరు అప్పీలులోని 1వ రెస్పాండెంట్‌గొంట్లా రాధాకృష్ణయ్య చనిపోయినందున, ఆయన వారసులను అప్పీలులో చేర్చుటకు పై నెంబరు పిటీషనును పిటీషనర్లు దాఖలు చేసినందున, ఇందు విషయమై మీకు పలు పర్యాయములు నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణం చేత ఈ పేపరు నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 08-11-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషనను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 08-11-2024
మార్కాపురం **వి.శ్రీనివాసరావు**
పిటీషనర్లు/అప్పిలెంట్లు తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 9440510490.

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో..
I.A.170/2024.
In
O.S.107/2014.

Between :
సయ్యద్ అరుణ్, వగైరా ... పిటీషనర్స్.
and
నిశ్శంకర @ నిశ్శంకరరావు శివయ్య (died) వగైరాలు ...... రెస్పాండెంట్స్.
To
R3) మల్లెలకోటేశ్వరరావు
S/o సాంబశివరావు,Door No:3-28-51/7, 6/2 లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

ఈ దావాలోని 3వ ప్రతివాది అయిన మల్లెల కోటేశ్వరరావు పై ది:11-11-2016 తేదిన Dismiss for default ఆర్డర్ పాస్ చేసి యుండగా, పిటీషనర్స్ సదరు Dismiss for default ను Set a side చేయు నిమిత్తం I.A.170/2024 దాఖలు చేసి, మూడవ రెస్పాండెంటు అయిన తమరు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక ఉద్దేశపూర్వకంగా తప్పుకుని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ది:04-11-2024 తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో 3 రెస్పాం డెంటు అయిన తమరు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియ పరచవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై దావాలోని I.A.170/2024ను నీపరోక్షమున తీర్మానం చేయుదురు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ : 04-11-2024.
C.V. ప్రవీణ్ కుమార్,
పిటిషనర్స్ తరుపు అడ్వకేట్,
బాపట్ల.
సెల్ : 9398470685.

నోటీసు
మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. నెం. 45 / 2024

బిట్వీన్:
షేక్ షరీఫ్ ....పిటీషనర్
మరియు
జమ్మిగుంపుల శ్రీనివాస రావు & 8 ఇతరులు ...రెస్పాండెంట్లు

1) జమ్మిగుంపుల శ్రీనివాసరావు,S/o.కోటేశ్వరరావు,R/o. పులిపాడు-గ్రామం, గురజాల మండలం, పల్నాడు-జిల్లా. 2)కందిమళ్ల పూర్ణచంద్రరాజు, S/o. నాసరయ్య, గుడ్ న్యూస్ స్కూల్ దగ్గర, మహేంద్ర షో రూమ్ ఎదురుగా, గురజాల-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా. 3)వై. ప్రవీణ్ కుమార్, టైర్స్ షాప్, గుడ్ న్యూస్ స్కూల్ దగ్గర, గురజాల-పోస్ట్ & మండలం, 4)దానబోయిన వెంకటేశ్వర్లు,S/o.రామకృష్ణ, పౌండ్రి పని,C/o. సాయి నిరంజన్ ఇంజనీర్ వర్క్స్,ఎదురుగా: పులిపాడు రోడ్, గురజాల-పోస్ట్ & మండలం,పల్నాడు-జిల్లా. 5)షేక్ బాజీ, (సెల్.9908646411), సీట్ కవర్ వర్క్, ఎదురుగా తంగెడ రోడ్, ఫ్లై ఓవర్ దగ్గర, దాచేపల్లి-పోస్ట్ & మండలము, (8019337913), పల్నాడు-జిల్లా. 6)జహీరుద్దీనా బాషా, (786 ఏజెన్సీలు), ఎదురుగా:విశ్వనాథ్ థియేటర్, పంచాయతీ కార్యాలయం వెనుక వైపు, చిలకలూరి పేట-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా, (9912435848),7)బొంకూరి శివ నాగేశ్వరరావు, S/o. కోటయ్య, పాత పోస్టాఫీసు లేన్, మజీద్ వెనుక వైపు, కారెంపూడి-పోస్ట్ & మండలం, పల్నాడు-జిల్లా. 8)జక్కా సత్యనారాయణ,(9885211721),S/o. రామయ్య, ఎదురుగా పులిపాడు రోడ్, C/o. సాయి నిరంజన్ ఇంజనీర్ వర్క్స్, గురజాల-పోస్ట్ & మండలం-పల్నాడు- జిల్లా. 9)షేక్ జానీ (8885835706), S/o. హుస్సేన్, మజీద్ బజార్, జంగమహేశ్వర పురం-గ్రామం, గురజాల-మండలం, పల్నాడు-జిల్లా.

సదరు పిటిషనర్ పైన పేర్కొన్న శ్రీ కోర్టువారి ఎదుట I.P. పిటిషను దాఖలుచేయగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తము పేపరు ప్రకటనకు ఆర్డరువేసియున్నారు.మీరు ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.**12-11-2024**కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు **ఉ॥గం.10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పై నెంబరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

కొంగర హరి సత్యనారాయణ,
పిటీషనరు తరపు న్యాయవాది, గురజాల

జనరల్ నోటీసు
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI
I.P. No. 24/2024

Between :
Vuyyuru Sankara Rao ..... Petitioner
And
1. Kesana Pitchaiah, S/o Sambasiva Rao
2. Sonti Sankara Rao S/o Subba Rao
3. Vuyyuru Subbamma D/o Sonti Sankara Rao
4. Vaka Subba Rao , S/o Sambaiah
5. Emineni Srilakshmi W/o Venkateswara Rao
6. Jonna Srihari Prasad S/o Mohana Rao
7. Vaka Srinivasa Rao S/o Govindu
8. Kandula Venkateswara Rao S/o Sree ramulu
9. Mallola Ramakrishna S/o Nageswara Rao
10. Yenumula Kalyani W/o Veeraiah

All are R/o somasundara Palem Village, Tenali Mandal, Guntur District
... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 23-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 23-10-2024

ఇట్లు
శ్రీమతి రాళ్ళపల్లి అనిత
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ నెం. 8121716664.

మాట్లాడుతున్న ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు కెపి.సిద్ధం రాజు

ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీని రద్దు చేయాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ రద్దు చేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు కె.పి. సిద్ధంరాజు డిమాండ్ చేశారు. మాచర్లలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పాలసీలపై బోనస్ పెంచాలని, అన్ని పాలసీలపై ఏజెంట్ కమీషన్ పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.మల్లారెడ్డి, కె.నాగేశ్వరావు, డి.శ్రీనివాసరావు, జి.కిషోర్, ఎ.మాలకొండయ్య, ఒ.చెన్నకేశవరావు, సీతారామయ్య, ఎం.చిన ఆదినారాయణ, బ్రహ్మరెడ్డి పాల్గొన్నారు.

మాచర్ల నియోజకవర్గంలో రహదార్లకు రూ.117.75 కోట్లు మంజూరు

పజాశక్తి- మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.117.75 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం తెలిపారు. దుర్గి నుండి వెల్దుర్తి వరకు 17.6 కిలోమీటర్లకు గాను రూ.31.60 కోట్లు, రెంటచింతల మండలం పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల వరకు 11.2 కిలోమీటర్లకు గాను రూ.21.65 కోట్లు, మాచర్ల నుండి విజయపురిసౌత్ 22.8 కిలోమీటర్ల గాను రూ.31 కోట్లు, లోయపల్లి నుండి లచ్చంబావి తండా వరకు 25.40 కిలోమీటర్లకు గాను రూ.33.5 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఇందుకుగాను కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి, అందుకు కృషి చేసిన సిఎం చంద్రబాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు బ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సాగునీటి సంఘాల ఎన్నికల నోటిఫికేషన్

ప్రజాశక్తి - రెంటచింతల

సాగునీటి సంఘాలకు తొమ్మిదేళ్ల అనంతరం ఎన్నికలు నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా నేడు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఉన్నత స్థాయి అధికారులు తెలిపారు. నవంబర్ 16 నుంచి 18 వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 2015లో చివరిసారిగా ఎన్నికలు జరిపారు మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో 16 డబ్ల్యూ యు ఏ (వాటర్ యూజర్ అసోసియేషన్) ఉన్నాయి. తాళ్లపల్లి, కంభంపాడు 1 తుమ్మరకోట, పసర్లపాడు, కంభంపాడు 2, రెంటాల, సంఘాలు డి సి -1 పరిధిలో ఉండగా డిసి -2 (డిస్ట్రిబ్యూటర్ కెనాల్) పరిధిలో మాడుగుల 1, రెంటచింతల 1, గురజాల 1, మెట్టుగుడుపాడు, గొట్టిముక్కల, మాడుగుల 2, గురజాల 2, గంగవరం 1, దైద సంఘాలున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కొక్క సంఘంలో 12 మంది సభ్యులు ఉండగా వారిలో ఒకరు చైర్మన్ మరొకరిని డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నుకుంటారు.



యుటిఎఫ్ కార్యాలయంలో ఓటు నమోదు కేంద్రం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పట్టభద్ర ఓట్ల నమోదు కేంద్రాన్ని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మంగళవారం ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ గత నెల 30 నుంచి ప్రారంభమైందని, వచ్చేనెల 6వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. 2021 నాటికి గ్రాడ్యుయేషన్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఓటు కోసం నమోదు చేసుకోవచ్చని, అర్హులంతా ఓటరుగా నమోదవ్వాలని కోరారు. యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఓటరు నమోదు కేంద్రంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో సేవలు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు కావాల్సిన వారైనా, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని అనుకున్న వారైనా ఇక్కడ సంప్రదించొచ్చని చెప్పారు. అనంతరం దరఖాస్తును ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు డి.శ్రీనివాసరావు,

జి.ప్రసాద్, బివి రమణ నాయక్, ఆర్.సత్యనారాయణ, జి.రోశయ్య, రమణరెడ్డి, ఎస్.మరియదాస్, కె.డేనియల్ పాల్గొన్నారు.

18న ఎస్‌కెబిఆర్ డిగ్రీ కాలేజీలో మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ప్రిన్సిపల్ జె.లక్ష్మికుమారి

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రెనింగ్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ అధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ఎస్‌కెబిఆర్ డిగ్రీ కళాశాలలో 18న మినీ జాబ్ మేళ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.లక్ష్మికుమారి మంగళవారం తెలిపారు. జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంకు, జయలక్ష్మి ఆటోమోటివ్, రిలయన్స్ రిటైల్ సర్వీసెస్ కంపెనీలు హాజరవుతాయని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పిజి చదివిన 18-38 ఏళ్లవారు తమ బయోడేటా లేదా రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని వివరించారు. శు క్రవారం ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని, పూర్తి వివరాలకు ఆర్.కిరణ్ నాయక్: 7842747682, పి.శ్రీకాంత్: 9492158153 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తిరుమల ఇంజినీరింగ్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ విద్యార్థిని ప్రతిభ చూపినట్లు తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలు ఈనెల 5, 6 ,7 తేదీల్లో కర్నూలులో నిర్వహించగా వివిధ జిల్లాల నుండి సుమారు 500 మంది ట్రెడిషనల్ యోగ, రిధమిక్ యోగ, ఆర్టిస్ట్ యోగ విభాగాల్లో పాల్గొన్నారని చెప్పారు. ట్రెడిషనల్ యోగ విభాగంలో తమ విద్యార్థిని యేసు మరియమ్మ తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు యేసు మరియమ్మతోపాటు ట్రైనర్ రంగలక్ష్మిని మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. తమ కళాశాలలో విద్యతో పాటు యోగా తరగతులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించొచ్చన్నారు. యేసు మరియమ్మను కళాశాల సెక్రటరీ - కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ, చైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు, కళాశాల డైరెక్టర్లు బత్తిన నాగేశ్వరరావు, దండా బ్రహ్మానందం, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

మిస్సైల్ మ్యాన్‌కు ఘన నివాళులు

ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో నివాళులర్పించారు. గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూలమాలేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలాం సాధారణ వ్యక్తిగా జన్మించినా అకుంఠిత పట్టుదల, వ్యక్తిత్వంతో దేశం గర్వించే వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. పల్నాడు రోడ్డులోని కలాం విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచి పెట్టి కలాం కృషిని కొనియాడారు. ఎఎం రెడ్డి కళాశాలలో కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ షేక్ మహమ్మద్ షరీఫ్, నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో మిట్టపల్లి రమేష్ తితరులు అబ్దుల్ కలాంకు నివాళులర్పించారు.

ప్రజాశక్తి- మాచర్ల

భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి, భావితరాలకు మార్గదర్శి భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కలాం జయంతి సందర్భంగా స్థాయిక మెయిన్ రోడ్డులోని విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు అబ్దుల్ కలాం సేవాసమితి అధ్యక్షులు షేక్ పాషావలి, విగ్రహ దాత గోలి శ్రీనివాసరావు మంగళవారం పూలమాలలేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానంద తర్వాత అంతటి వ్యక్తి అబ్దుల్ కలాం అని, దేశంలోని యువతనే కాదు ప్రపంచంలోని విద్యార్థులకు ఆదర్శంగా ఆయన జన్మదినమైన అక్టోబర్ 15న ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారని చెప్పారు. మిస్సైల్ మ్యాన్‌గా ప్రసిద్ధి చెందిన కలాం దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. అయన్ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఆసక్తి ఉన్న రంగంలో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వికాస్ డిగ్రీ కాలేజీకి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.సైదయ్య, వై.కేశవరెడ్డి, కె.దుర్గారావు, పల్నాడు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శివభాస్కర్, ప్రతిభ వికాస్, పలనాడు కాలేజీల డైరెక్టర్ పఠాన్ నాగుర్‌వలి, వాసవి క్లబ్ అధ్యక్షులు ఒ.చెన్నకేశవ రావు, ఎం.నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సమితి కార్యదర్శి కె.చిదంబరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రెంటపాళ్లలో అబ్దుల్ కలాం విగ్రహానికి విద్యార్థులు, స్థానికులు పూలమాలలేశారు. నాయకులు ఎం.రామచంద్రరావు, సిహెచ్.మోహన్‌బాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలో టీచర్ మస్తాన్ ఐటిఐ నందు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచెర్ల బుల్లిబాబు, ప్రిన్సిపాల్ ఎస్.రమేష్‌బాబు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న కలాం విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాలలేసి నివాలులర్పించారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి.. అంటూ విదార్థులు, యువతలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం అందరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బి.శ్రీనునాయక్, బి.చిన్న నాయక్, పి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, బి.రాంబాబు నాయక్, ఎస్.నాగరాజు, ఎం.వెంకటేష్ నాయక్, పి.వెంకట బుల్లోడు, బి.వెంకట్, పి.శంకర్, కె.రోశయ్య, కె.శ్రీనివాసరావు, కె.వాగ్యా నాయక్, ఆర్.వెంకట్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అవయవదానంపై ప్రజలకు ఎయిమ్స్ విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ అనాటమీ దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఎయిమ్స్ గేటు వద్ద నుండి మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వరకు మెడిసిన్, వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎయిమ్స్ సీఈవో, డీన్ డాక్టర్ మాద బనంద్కర్, విద్యావేత్త శ్రీమంత కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1903 సంవత్సరం నుండి అనాటమీ విద్యను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. శాస్త్రవేత్త అంద్రియాస్ వెసాలియన్ వర్ధంతి సందర్భంగా 2019 నుండి ప్రపంచ అనాటమీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఆరోగ్య రంగంలో ప్రజలకు అనాటమీ అక్షరాస్యతను అందించుటకు కృషి జరుగుతుందని తెలిపారు. మరణం అనంతరం శరీరం మరియు అవయవ దానాలపై ప్రజలకు అవగాహన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ర్యాలీగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట అవయవ దానం పై ప్రజలకు మెడిసిన్ విద్యార్థులు అవగాహన కల్పించారు. నాటిక ద్వారా, గేయాల ద్వారా కల్పించారు.

ఈ సందర్భంగా మంగళగిరి చెందిన డి నిర్మల అనే మహిళ తన మరణాంతరం తన యొక్క పార్థివ దేహాన్ని పరిశోధనల నిమిత్తం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు జె.వి రాఘవులు

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి

కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నసీర్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యువతకు ఆదర్శనీయుడని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నసీర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళనాడు, రామేశ్వరంలో జన్మించి పేపర్ బాయ్‌గా ప్రస్థానం మొదలుపెట్టి ఉన్నత విద్యను అభ్యసించి క్షిపణి శాస్త్రవేత్తగా, భారత 11వ రాష్ట్రపతిగా దేశానికి వెలకట్టలేని సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, పఠాన్ జమీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.వి.రమణ

ప్రజాశక్తి-గుంటూరు : అబ్దుల్ కలాం జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని జెవివి జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ అన్నారు. భారత్‌పేటలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి సభలో రమణ మాట్లాడుతూ అగ్ని, త్రిశూల్, పృధ్వి, ఆకాశ్ క్షిపణులు కలాం ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్నాయని చెప్పారు. కలాం ప్రజల రాష్ట్రపతి అని పేర్కొన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ కలాం పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించారని, ఆయనకు 40కిపైగా విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌లు అందజేశాయన్నారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న వంటి గొప్ప అవార్డులు వరించాయన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక రైలుపేటలోని కన్న ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో మంగళవారం మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, భారతదేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన అబ్దుల్ కలాం జీవిత చరిత్ర ప్రపంచమంతటికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కన్న మాస్టర్, విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నాగార్జున స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ ఒక సామాన్య పౌరుడు ఒక చాలా పేదరికంలో పుట్టిన వ్యక్తి కూడా ఒక గ్రేట్ సైంటిస్ట్ గాను ఒక ప్రపంచంలో కల్లా అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైనటువంటి భారతదేశంలో రాష్ట్రపతిగా ఎనలేని గుర్తింపు తెచ్చారన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : భారత మాజీ రాష్ట్రపతి క్షిపణి పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థులకు మార్గదర్శకుడని ప్రధానోపాధ్యాయులు రాము అన్నారు మంగళవారం కొలిపర మండలంలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పలువురు నాయకులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని ప్రసంగించారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు

యువత అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడిచి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఏఎన్యూ ఇంచార్జి విసి ఆచార్య కె. గంగాధరరావు పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మంగళవారం విశ్వవిద్యాలయంలోని కలాం విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించే క్రమంలో అబ్దుల్ కలాం వంటి మహనీయు లను ఆదర్శ తీసుకోవాలని పిలుపునిచ్చారు. సాధారణ వ్యక్తి గా ఉన్న అబ్దుల్ కలాం తనకృషి , పట్టుదలతో దేశ అత్యున్న త శిఖరాన్ని అధిరోహించారని గుర్తు చేశారు. విద్యార్థులు అటువంటి వారి జీవితాలను ఆదర్శంగా చేసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఇంచార్జ్ రెక్టార్ ఆచార్య కే. రత్నషీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లు కలాం గొప్పతనాన్ని కొని యాడారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి. మిస్సైల్ మెన్ గా పెరుగంచినా అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షు డు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి ధారదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని తహసిల్దార్ ఐ సునీత కోరారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక అలీ నగర్ ఉర్దూ పాఠశాల సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాల పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు షేక్ మహబూబ్ సుభాని పఠాన్ జున్ను ఖాన్ ఎండి యూసుఫ్ తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్ వల్లూరు నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గయాసుద్దవుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పెదనందిపాడు, శాఖా గ్రంథాలయం నందు అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : మాజీ రాష్ట్రపతి,భారతరత్న, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయమని రాయపూడిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల హెచ్ ఎం మహమ్మద్ ఖాసీం తెలిపారు. పాఠశాల లో అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ, సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాల నైనా చేరగలమనే సందేశాన్ని యువతకు అబ్దుల్ కలాం అందించారని శ్లాఘించారు. అబ్దుల్ కలాం రాసిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. తొలుత కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భవన నిర్మాణ రంగ కార్మికులకు

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మోమో నంబర్ 124 రద్దుచేసి భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కనీస వేతన చట్టం చేయాలని, సివిల్ సప్లై ముఠా కార్మికులకు వేతనాలు పెంచాలని, ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవర్లను పర్మినెంట్ చేయాలని తదితర తీర్మానాలను భవన నిర్మాణ కార్మికుల రంగ శాఖ తీర్మానం చేసింది. మంగళవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో నాయకులు కె పాములు అధ్యక్షతన నిర్వహించిన శాఖ మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శాఖా కార్యదర్శిగా టి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చంగయ్య, నాయకులు వై కమలాకర్, వివి జవహర్‌లాల్, ఎం బాలాజీ, షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్ పేదలకు పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డులోని ప్రగతినగర్‌లో గత 15 సంవత్సరాల నుండి నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ కోరారు. ప్రగతి నగర్ శాఖా మహాసభ మంగళవారం రాగి వెంకటేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ ప్రగతి నగర్‌లో గత 15 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు, ఇక్కడ నివసిస్తున్నారని, వీరందరూ కూడా రోజువారి కూలితో పనులతో జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆయా పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరుగుతుందని, కావున ప్రభుత్వం తగు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి ప్రగతి నగర్ శాఖ నూతన కార్యదర్శిగా రాగి వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభలో ముందుగా సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, పత్రా దావీదు, ఎరుకల వెంకటేశ్వర్లు మతికి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు నగర కమిటీ సభ్యులు ఖాశీం షహీద్, జి.రమణ తదితరులు పాల్గొన్నారు.

21న గుంటూరులో సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి, పెదకాకాని

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సమకాలిన రాజకీయ పరిణామాలపై సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లిలో, పెదకాకానిలో కరపత్రాన్ని ఆవిష్కరించి నాయకులు ప్రసంగించారు. 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సమకాలీన రాజకీయ పరిణామాలపై సభ నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఈ సభలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు పాల్గొని ఉపన్యసిస్తారని తెలిపారు.తాడేపల్లి ప్రచారంలో సిపిఎం రాజధానిడివిజన్ కార్యదర్శి ఎం రవి, నాయకులు ఈ రామా రావు, సిహెచ్ సుందర్రావు, టి బక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ శివాజీ, బురదగుంట సాంబయ్య ఆముదాల నాగేశ్వరరావు బాలయ్య ఎస్ విజయలక్ష్మి తిరుపతమ్మ జట్టి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

విగ్రహానికి అవమానం నిజం కాదు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలుగుతల్లి విగ్రహం తొలగింపు, స్థలం కబ్జాకు యత్నమని వస్తున్న విమర్శల్లో నిజం లేదని, విగ్రహానికి గౌరవం దక్కేలా గాంధీ పార్క్ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. విగ్రహ ప్రదేశాన్ని మంగళవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలోని రైల్వే అండర్ పక్కనున్న తెలుగుతల్లి విగ్రహాన్ని గాంధీ పార్క్‌లో పార్క్ ప్రధాన మార్గం గుండా లోపలకు వెళ్లగానే కనిపించేలా గత శిలాఫలకాలపై ఉన్న పేర్లుండేలా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని పూర్తవ్వగానే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఈ విగ్రహాన్ని గాలికొదిలేసిందని, ఈ ప్రాంతంలో మూత్ర విసర్జన చేస్తున్నా పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఏవి ఉన్నాయో అదే శిలాఫలకాలతో నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.

రైతులకు ఈ-క్రాప్ ధ్రువపత్రాలు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రస్తుత ఖరీఫ్ సీజకుకి సంబంధించి ఈ-క్రాప్‌లో నమోదైన పంటలకు రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా పంటల బీమా ప్రీమియం చెల్లిస్తుందని నూజెండ్ల మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం షేక్ అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రం వద్ద ఖరీఫ్-2024 సీజన్ పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితాలుపై సామాజిక తనిఖీ గ్రామ సభ మంగళవారం నిర్వహించారు. రైతులకు ఈ-క్రాప్ ధ్రువపత్రాలు అందించారు. సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు బి.మౌనిక పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో పేటీఎం మిషన్

ప్రజాశక్తి పెదకూరపాడు

స్థానిక వెలుగు కార్యాలయంలో పేటిఎం మెషిన్లను ఏర్పాటు చేసినట్లు మండల ఎపిఎం బి.సునీత తెలిపారు. శ్రీనిధి జిల్లా ఇన్చార్జి చిన్న బోలయ్య, సిసిలు, శ్రీనిధి మేనేజర్లతో మంగళవారం సమావేశమయ్యారు. రుణాల రికవరీపై చర్చించారు. బ్యాంకులకు వెళ్లకుండానే పేటియం ద్వారా రుణాలు చెల్లించవచ్చని, రసీదు కూడా పొందవచ్చని అన్నారు. అప్పు ఖాతాలు వివరాలు తెలుసుకోవడానికి అవకాశం ఉందన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేల శంకుస్థాపన

ప్రజాశక్తి - వినుకొండ

పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలం రావులాపురం, గండిగనుములలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందజేయబోతున్నారన్నారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

ప్రజాశక్తి- మాచర్ల

పల్లె పండుగ సందర్భంగా మండల పరిధిలోని భైరవనిపాడు, జమ్మలమడక గ్రామాల్లో సిసి రోడ్లకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులతోపాటు తాగు నీరు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నాయకులు ఎన్.వీరస్వామి, కె.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావుయాదవ్, గోపిరెడ్డి, జె.కొండలు, గోవిందయ్య, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం భైరవునిపాడులో రూ.15 లక్షలతో సిసి రోడ్డుకు ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. టిడిపి మండల అధ్యక్షులు ఎన్.వీరాస్వామి యాదవ్, నాయకులు పి.పుల్లయ్య, జనసేన మండల అధ్యక్షులు సాంబశివరావు, జి.శ్రీను, జె.కొండలు, జె.సైదులు, జె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలోని అన్నారం, రొంపిచర్ల, కొనకంచివారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో పల్లె పండుగ నిర్వహించారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ కాల్వలకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శంకుస్థాపన చేశారు. నాయకులు జి.కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని గారపాడులో రూ.20

లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీలతో పాటు రూ.2 లక్షలతో గోకులం షెడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ : మాచాయపాలెం, కందిపాడు గ్రామాల్లో పల్లె పండుగ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఏపీవో కోటమ్మ, టిడిపి నాయకులు జి.కొండయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రామాంజనేయులు నాయక్, నాంచారయ్య, కొండలు, పకీరయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని కొచ్చర్లలో రూ.15 లక్షలలతో సిసి రోడ్లకు ఎంపిడిఓ ప్రభాకర్‌రావు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులు అధ్వానంగా మారడంతో గ్రామస్తులు కొద్దిరోజులుగా ఇబ్బందులు పడుతున్నారని,ఈ పనులు పూర్తయితే సమస్య ఉండదని అన్నారు. ఏపీఓ లక్ష్మణ్, టిడిపి నాయకులు ఎ.కోటేశ్వరరావు, ఎన్.శివరామయ్య, జనసేన నాయకులు ఎన్.పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య పాల్గొన్నారు.

పొలాల్లో నీటిని నిలబడనీయొద్దు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని నరగాయపాలెంలోని రైతుసేవా కేంద్రం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్రం, పల్నాడు జిల్లా డిడిడి ఎం.శివకుమారి వివరించారు. కంది, వరి, మిర్చి, పొగాకు పంటలలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానాలను చెప్పారు. అనంతరం కంది పొలాన్ని సందర్శించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పొలాల్లో నీరు నిలబడి ఉంటే వెంటనే బయటికి వెళ్లబెట్టి 13.0.45ను పై పాటుగా పిచికారీ చేయాలన్నారు. జిల్లా శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త వెంకట రాములు, మండల వ్యవసాయాధికారి కె.అంజిరెడ్డి, ఉద్యాన అధికారి షేక్ నబీ రసూల్, విఎఎ ఎస్.భార్గవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని గోవిందపురం, కమ్మవారిపాలెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల వ్యవసాధికారి టి.శ్రీలత మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పొలాల్లో నీరు నిలబడకుండా బయటికి పంపాలని చెప్పారు. వీలైనంత వరకు ప్రస్తుతం ఎరువులేమీ వేయొద్దన్నారు. కంది, పత్తి పంట ప్రస్తుతం మొక్క నుండి పూత దశలో ఉన్న దృష్ట్యా పొలంలో నీరు నిలిస్తే వేరు కుళ్ళ, ఎండుతెగులు ఆశించే అవకాశం ఉందని చెప్పారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని ఇర్లపాడు, అప్పాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పత్తి, మిరప పొలాలను అధికారులు సందర్శించిన అనంతరం గ్రామాల్లో సభలు నిర్వహించారు. సాగు పద్ధతులు, పాటించాల్సిన మెలకువలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖలు అందించే పథకాలను వివరించారు. మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, గణపవరం వెటర్నరీ డాక్టర్ సాంబశివరెడ్డి, మార్కెట్ యార్డు సూపర్వైజర్ నరసింహారెడ్డి, ఉద్యాన సహాయకులు నాగరత్న కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని పాకాలపాడు రైతుసేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం-2005పై వ్యవసాయ సిబ్బంది, రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాచారం చోసం దరఖాస్తు చేసుకునే విధానం, చెల్లించాల్సిన రుసుం, సమాచారం ఎన్ని రోజుల్లో పొందొచ్చు అనే విషయాలను వివరించారు.

మిర్చిలో ఈ జాగ్రత్తలు అవసరం..

ప్రజాశక్తి - వినుకొండ : వరుస వానల నేపథ్యంలో మిర్చి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన శాఖాధికారి నబి రసూల్ సూచించారు. ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారంలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. మొక్కలు వడబడి, తలలు వాలిస్తే లీటర్ నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారీ చేయాలని, ఇనుప ధాతు లోపంతో మొక్కలు పాలిపోతే 10లీటర్ల నీటికీ 50 గ్రాముల అన్నభేదితో పాటు ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయాలని సూచించారు. కాపుతో ఉండి వాలిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదుళ్ల చుట్టూ మట్టిని ఎగదోయాలని, నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర కృషి చేస్తే వెంటనే ఆరుతుందని పేర్కొన్నారు. పైపాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా 15 కిలోల పోటాష్ 200 కిలోల వేప పిండి వేయాలన్నారు. మొక్కలు తేరుకున్న తర్వాత స్థూల పోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి, సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాములు లీటర్ నీటికి ఒకదాని తర్వాత ఒకటి వారం రోజుల వ్యవధిలో రెండు నుండి మూడుసార్లు పిచికారి చేయాలని వివరించారు. పైర్లకు బ్యాక్టీరియా ఆకుమచ్చ, కోనోఫోర వంటి తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని, ముందు జాగ్రత్తగా 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపరాక్సీ క్లోరైడ్, ఒక గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ మందులను కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. వేరుకుళ్లు ఆశించిన పొలాల్లో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు లేదా కార్బన్డిజం 10 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కలు మొదుళ్లలో పోయాలన్నారు. కాయకుళ్లు, కొమ్మ ఎండు తెగులు వ్యాపించకుండా ఒక మీల్లీ లీటర్ ప్రోపికోనోజోల్ లేదా 0.5 మిల్లీలీటర్ల డైఫెన్ కొనజోల్ లేదా 2.5 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 2.5 గ్రాముల సాఫ్ మందులను నీటిలో కలిపి మందులను ఒకటి మార్చి ఒకటి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారి చేయాలని చెప్పారు. వివిధ రకాల పురుగుల నివారణకు క్లోరోపైర్పాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రామ్స్ లేదా నోవాల్యూరోన్ 0.75 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలని సూచించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 16 అక్టోబర్ 2024

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఇళ్ళ నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లేఅవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ళ నిర్మాణాల పురోగతి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హౌసింగ్ ఏఈ లను సమన్వయం చేసుకొని సచివాలయంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రెటరీల ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇనుము అందుబాటులో ఉందని, ఇసుక సైతం సంబంధిత లేఅవుట్లకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్ళను లబ్ధిదారులు తక్షణమే పూర్తి చేసుకోనేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాల స్టేజ్ అప్డేషన్ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ప్రతివారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరు చేసిన కిచెన్ గార్డెన్లు, టాయిలెట్లు రిపేర్లు, మంచినీటి సౌకర్యం , రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ తదితర పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల ద్వారా వెంటనే ప్రారంభించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూఫ్ వాటర్ హార్వేస్టింగ్, సీసీ రోడ్లు, పంటకుంటలు ఏర్పాటు ద్వారా పనిదినాలు పెంచేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మి, సీపీఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ జెవీఎస్ఆర్కేవీ ప్రసాద్ , డ్వామా పీడీ వి శంకర్, మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం మంగళవారం పాత గుంటూరు, సిఐటియు జిల్లా కార్యాలయంలో బి.సత్యనారాయణ అధ్యక్షతన. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని, ఉచిత ఇసుక హామీ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులు గడిచినా ఇంత వరకూ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఉచిత ఇసుక ఇస్తున్నామని చెబుతూ రోజు మాటలు చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో ఇసుకను బ్లాక్‌లో అమ్ముకుంటుందని, సాధారణ ప్రజలకు దక్కట్లేదన్నారు. గత ప్రభుత్వంలో కంటే ట్రాక్టర్ ఇసుక ధర రెట్టింపు ధరకు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. చిన్న చిన్న రిపేర్లు చేసుకోవాలనుకుంటున్న గృహ యజమానులకు ఇసుక దొరకట్లేదన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడప కూడా దాటట్లేదన్నారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరించకపోవడం వల్ల కార్మికులకు సహాయం అందట్లేదన్నారు. తక్షణమే భవననిర్మాణ సంక్షేమ బోర్డులను పునరుద్ధరించి, కార్మికుల పెండింగ్ క్లైమ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణంలో స్థానికులకు అవకాశం ఇవ్వాలని కోరారు. బిల్డింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఖాసిం వలి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

దోమల నివారణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో తోట్లపాలెం, శ్రీరంగపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించడం జరిగిందని అన్నారు. పంట పరిశీలనలో కలుపు సమస్య గురించి రైతులకు వివరించామని, వేసవిలో లోతు దుక్కులు చేయడం వలన కలుపు సమస్యను కొంతవరకు రసాయనాలు వాడకుండా తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రబిలో విత్తనాల ఎంపిక పంట మార్పిడి విధానం గురించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సునీత, విఏఏ రత్నబాబు, వెటర్నరీ అసిస్టెంట్స్ గోపి, రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' నిర్వహణ

ప్రజాశక్తి - తెనాలి

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రూరల్ పరిధి లోని బుర్రిపాలెం, జగ్గడిగుంటపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లాంఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రత్నం పాల్గొన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరిలో సుడిదోమ ప్రభావం ఉందని, ఇది వరి దుబ్బులో చేరి వరిలో రసాన్ని పీల్చేస్తుందని చెప్పారు. దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిచికారి చేయాల్సిన మందులను వివరించారు. సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి జి ప్రేమ సాగర్ మాట్లాడుతూ వరిలో ఎదురయ్యే ఎర్రనల్లి సమస్యలను వివరించారు. దాని నిర్మూలన, పిచికారి చేయాల్సిన మందుల వివరాలను వెల్లడించారు. ఈ క్రాప్ నమోదు వివరాలను ఈ నెల 16న రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిస్తారన్నారు. రైతులు గమనించి ఏదైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని, తుది జాబితా ఈనెల 18న ప్రకటిస్తారని చెప్పారు. కార్యక్రమంలో నీలవేణి, గోపీనాథ్, ఏఈఓ మోహన్ పాల్గొన్నారు.

డ్రెయినేజీలో పూడికతీత పనులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో నగరపాలక సిబ్బంది ప్రధాన డ్రెయిన్స్‌లో పూడిక తీత పనులు మంగళవారం చేపట్టారు. మంగళగిరి పరిధి లోని రత్నాల చెరువు ఎస్టి కాలని, సర్వీస్ రోడ్డులలో, కాజలో వాటర్ ట్యాంక్ వద్ద వరకు పూడిక తీత పనులు ప్రత్యేక జెసిబి లతో జరుగుతున్నాయి. నగర పరిధిలోని చిన్న, పెద్ద కాలువలకు పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నగర పరిధిలో పలు ప్రాంతాలలో ప్రధాన కాలువలలోనూ ప్రత్యేక జెసిబి లతో పూడికలు, సిల్ట్ తొలగించేలా కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. నగర ప్రజలు ఏవైనా పారిశుధ్య సమస్యల పరిష్కార చర్యల కొరకు నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్ (7093912653, 08645-295192) నెంబర్లకు సమాచారం తెలిపిన యెడల తగు పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

రూ.44 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - చేబ్రోలు : పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామాలలో అంతర్గత సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ తదితరులు శంకుస్థాపన చేశారు. వేజండ్లలో రూ.17లక్షలు, సుద్దపల్లిలో రూ.7లక్షలు, శలపాడులో రూ.6లక్షలు, వీరనాయకుని పాలెంలో రూ.4లక్షలు, శేకూరులో రూ.10లక్షలతో అభివృద్ధిపనులను ప్రారం భించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె లలిత, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, డ్వామా పి డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటెల్ హైస్కూల్లో ఎన్‌సిసి విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హై స్కూల్‌లో నూతనంగా మంగళవారం బాలికల ఎన్‌సిసి యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు సీనియర్ కౌన్సిల్ పోసాని వెంకటేశ్వరరావు చేతులు మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ సి సి ద్వారా ఒక క్రమశిక్షణతో పాటు మానసిక ఉల్లాసం ఎంతో దరి చేరుతుందన్నారు. పని ఏదైనా ఇష్టపడి కష్టంతో చేస్తే మంచి లక్ష్యాలు దరి చేరతాయని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బత్తుల కరిముల్లారావ్ మాట్లాడుతూ ఎన్.సి.సి గురించి వివరించారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ మాట్లాడుతూ తమ స్కూలుని గుర్తించి ఎన్‌సిసి యూనిట్ ని కేటాయించినందుకు కమాండింగ్ అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్ వి ఎస్ సుదర్శన్, సీనియర్ ఎన్ సి సి అధికారి రిటైర్డ్ మేజర్ సి. రామ్మోహన్ రావు, అశోకా రాణి జయ కుమార్, పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో ఎంఈఓ, విద్యార్థులు

డిస్లెక్సియా పిల్లల కోసం ప్రత్యేక శిక్షణ

వారోత్సవాలను ప్రారంభించిన ఎంఇఒ

ప్రజాశక్తి - తెనాలి

ప్రతి ఏటా అక్టోబర్ నెలలో డిస్లెక్సియా వారోత్సవాలు నిర్వహిస్తారని మండల విద్యాధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ చెప్పారు. మొదటి రోజు మంగళవారం కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. తొలుత విద్యార్థులచే గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఈఓ ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిస్లెక్సియా అనేది రీడింగ్‌లో రుగ్మతగా చెప్పారు. ఇది ప్రధానంగా చదవడం, రాయడం నైపుణ్యాల పై ప్రభావం చూపుతుందన్నారు. దీనిపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎంఈఓ-2 వి జయంతి బాబు మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు మంచి మేధస్సు కలిగి ఉండి కూడా పాఠాన్ని సులభంగా చదవడం, రాయడంలో, అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడటం జరుగుతుందని, ప్రాథమిక దశలోనే ఇటువంటి విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తే చికిత్స పొందే వీలుంటుందన్నారు. ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్ సునీల్ మాట్లాడుతూ డిస్లెక్సియా మానసిక సమస్య మాత్రమేనన్నారు. అందరిలాగే ఐక్యూ లెవెల్స్ చక్కగా ఉన్నప్పటికీ అక్షరాలను పలకడంలో, భాష ఉచ్చారణ లోను ఇబ్బందికర పరిస్థితులు ఉన్నపుడు క్లాస్ టీచర్స్ కు సమస్యను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఐ ఈ డి టీచర్ సునీత, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యావనరుల (భవిత) కేంద్రం లో పిల్లల అభ్యసన లోపం పై తల్లిదండ్రులకు అవగాహన సదస్సునిర్వహించటం జరిగింది . ప్రత్యేక ఉపాధ్యాయులయిన జి. అనురాధ, జి. రాజేష్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల కోసం జిల్లా సమగ్ర శిక్ష నిర్వహించే భవిత కేంద్రం నుండి అభ్యసన లోపం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

ఆరోగ్యం 'మీ చేతుల్లోనే'

ప్రజాశక్తి - తుళ్లూరు

అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం స్థానిక గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో వి రాజశేఖర్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ, చేతులను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు. మీ చేతుల్లోనే మీ ఆరోగ్యం అన్న విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ భిక్షం బాబు మాట్లాడుతూ, చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన చేతుల పరిశుభ్రత దినోత్సవంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలో పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎన్‌జిహెచ్ ఎస్ పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ పి శైలజ మాట్లాడుతు చేతులు శుభ్రంగా కడుక్కోవడం అంటే వ్యాధిని నిలువరించే టీకా వేసుకున్నట్లే అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అని ప్రతి ఒక్కరూ ముఖ్య సమయాల్లో సబ్బుతో చేతులు శుభ్రముగా కడుక్కోవడం, సులభమైన, అతి తక్కువ ఖర్చుతో కూడిన ఆరోగ్య విధానమని సూచించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె లలిత, ఉపాధ్యాయులు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనపై 18న ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 18న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని వాగ్ధానం చేసి, అధికారంలోకి వచ్చాక సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.8100 కోట్లు పెంచటానికి ప్రతిపాదనలు చేసి ప్రజలపై భారాలు మోపే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఒక ప్రక్క నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరో ప్రక్క విద్యుత్ ఛార్జీలు పెంచాలని ప్రతిపాదనలు చేయడం సరికాదన్నారు. ఈ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని జరిగే ధర్నాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

గ్లోబల్ సర్టిఫికేషన్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

చలపతి విద్యార్థులకు గ్లోబల్ సర్టిఫికేషన్

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి, డేటాసైన్స్ విభాగం విద్యార్థులు ఎస్ఎపి గ్లోబల్ సర్టిఫికేషన్‌లో ఉత్తీర్ణులయ్యారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ కళాశాల ఒప్పందం కుదుర్చుకున్న ఎస్ఎపి యూనివర్సిటీ అలియన్స్ వారి సహకారంతో ఎస్ఎపి సర్టిఫైడ్ అసోసియేట్‌లో తమ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్ తదితరులు అభినందించారు.

మేయర్‌ను కలిసిన జిఎంసి నూతన ఎస్ఇ

ప్రజాశక్తి-గుంటూరు

మేయర్‌కు బొకే అందచేస్తున్న ఎస్ఈ నాగమల్లేశ్వరరావు

గుంటూరు నగరంలో తాగునీటి సమస్య లేకుండా, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు తెలిపారు. నగర పాలక సంస్థ లో నూతన ఎస్ఇగా బాధ్యతలు చేపట్టిన కె.నాగమల్లేశ్వరరావు మంగళవారం నగర మేయర్‌ను సంపత్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా మేయర్ నూతన ఎస్ఈని అభినం దించారు. నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విలీన గ్రామాల అభివద్దికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేయాలని, అభివద్ధి కార్యక్రమాల నిర్వహణలో అధికారులకు తమ పాలకవర్గం అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

జిజిహెచ్ వార్డుల్లో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని వివిధ విభాగాల్లో సిబ్బంది పనితీరుపై సూపరింటెండెంట్ డాక్టర్ వై. కిరణ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశుభ్రతకు పలు సూచనలు చేశారు. కార్డియాలజీ ఒపి విభాగంలో ఎకో స్కాన్ పనిచేయకపోవటం చూసి అసహనం వ్యక్తం చేశారు.వెను వెంటనే స్టాండ్ బైగా ఒకటి పెట్టాలని సూచించారు.అవసరమైతే మెడికల్ డిపార్టుమెంటు లో రూములో వుంచిన ఇకో మెషీన్ తాత్కాలికంగా కార్డియాలజీలో గుండె పరీక్ష లకు వాడాలని సూచించారు. కార్డియాలజీ ఒపి మందులిచ్చు గదిలో పేరుకొనివున్న అట్టపెట్టెలను ,చెత్తను దగ్గరవుండి తొలగించారు. తరువాత మెడికల్ ఒపి లో రూములో దాచివుంచిన 6 వీల్ చైర్లను,స్ట్రెచర్ ట్రాలిలను బయటకు తీసి వాటిని రోగులకు అందుబాటులోకి తేలావని సూచించారు. గుండె జబ్బుల ఒపిలో ట్రెడ్ మిల్ పరీక్షలు సక్రమంగా చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. రెండు ఇసిజి మిషన్ న్లు ఎందుకు తీసివేశారని ఆగ్రహం వ్యక్తంచేసి , తక్షణమే మరో ఇసిజి మిషన్ ను తెప్పించి రోగులకు అందు బాటులోకి తెచ్చారు. ఎంత మందికి ఇసిజి చేస్తున్నారో రికార్డు చేయక పోవడం చూసి ఆగ్రహించి తక్షణమే రిజిస్టరులో నమోదు చేయటానికి ఆదేశాలు జారీ చేశారు.

కొత్తగా మెడికల్ ఓపీలో మందులిచ్చు గది

మూడవ నెంబరు జనరల్ మెడిసిన్ ఒపి విభాగంలో కొత్తగా మరో మందులిచ్చు గదిని ఏర్పాటు చేయాలని , ఆ గదికి కావలసిన చిన్న చిన్న మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సోమవారం నుండి జనరల్ మెడిసిన్ విభాగానికి వచ్చు 300 నుండి 400 మంది రోగులకు కొత్తగా ఏర్పాటు చేయనున్న మందుల గదిలో నే ఇవ్వటానికి అన్నిచర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మందులకేసం రోగులను ఆసుపత్రి మొత్తం త్రిప్పవద్దని , సత్వరమే చూసి మందిలిచ్చి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్ఎంవో సతీష్, వెంకటరమణ, పరిపాలన అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అక్టోబర్ 16 నుండి 90 రోజులపాటు చేపట్టనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌కు అనుగుణంగా ప్రజారోగ్య కార్మికులను ప్రాంతాలు, గృహాల వారీగా రేషనలైజేషన్, మ్యాపింగ్ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారుల్ని ఆదేశించారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌పై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించటంలో రాజీ లేదన్నారు. పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు కనిపించేలా అధికారులు, కార్మికులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణకు, డ్రైన్ల శుభ్రం చేయడానికి, రోడ్లు శుభ్రం చేయటానికి తగిన విధంగా కార్మికులను, అవసరమైన వాహనాలను మ్యాపింగ్ చేయాలన్నారు. 740 మైక్రో ప్యాకెట్స్‌లోని కార్మికులు, పుష్‌కాట్‌లు, ట్రాక్టర్లు, ఈ-ఆటోలతో ప్రత్యేక నగర స్వచ్ఛ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విధులు కేటాయించబడిన అధికారులు నిర్ధేశిత సమయంలో విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. కార్మికులు, మేస్త్రీలు, సూపర్వైజర్లు, కార్యదర్శులు అనధికార సెలవులు పెట్టకూడదన్నారు. పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన వాహనాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా వెహికల్ షెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ల హాజరు ప్రతి రోజు పంపాలన్నారు. ప్రధాన రహదార్లను స్వీపింగ్ వాహనాల ద్వారా శుభ్రం చేయించాలన్నారు. త్వరలో భవన నిర్మాణ వ్యర్థాల సేకరణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాస రావు, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు గుంటూరు స్విమ్మర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణ పొందిన పారా స్విమ్మర్ దేవేంద్ర జాతీయ స్థాయి పారా ఈత పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కమిషనర్ చాంబర్లో కోచ్ ఎస్.కె. ఖాజా మొహిద్దీన్, స్విమ్మర్ దేవేంద్రలను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గత నెలలో విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 6వ పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో దేవేంద్ర సీనియర్ పురుషుల విభాగంలో ఎస్5 కేటగిరిలో పాల్గొని 2 బంగారు, 1 వెండి పతకాలు గెలుచుకున్నారన్నారు. ఈనెల 19 నుండి 22 వరకు గోవాలో జరిగే జాతీయ పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్-2024 పోటీలకు అర్హత సాధించాడని తెలిపారు.

స్విమ్మర్ దేవేంద్ర, కోచ్ ఖాజా మొహిద్దీన్‌ను అభినందిస్తున్న నగర కమిషనర్

మలినేని విద్యార్థులకు బూట్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఐదు రోజులపాటు తృతీయ సంవత్సరం విద్యార్థులకు మేక్ స్కిల్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే బూట్ క్యాంప్ మంగళవారం ప్రారంభం అయ్యింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డి.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ నేటి సాంకేతిక విజ్ఞాన రంగంలో పోటీదృష్ట్యా ప్రతి విద్యార్థిని వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, ఐడియాలజి స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, ఎఐడిఎస్ హెడ్ డాక్టర్ చార్లెస్ జయరావు, ఎఐఎంఎల్ హెడ్ డాక్టర్ డి.రవికిరణ్, మేక్ స్కిల్డ్ సిఇఒ పి.మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్

తేళ్ల నారాయణ సేవలు నిరుపమానం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రజా నాయకులు తేళ్ల నారాయణ సేవలు నిరుపమానం అని శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. మంగళవారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో, తేళ్ల నారాయణ రెండవ వర్ధంతి సభ, మరియు మహిళలకు కుట్టు శిక్షణ మూడవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమం విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ పాలపర్రు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు తేళ్ల నారాయణ రైతాంగ సమస్యలు, ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. మనం కూడా వివిధ వర్గాల ప్రజల సమస్యలపై పోరాడటమే మనం వారికి ఇచ్చే నివాళని పేర్కొన్నారు. వారి పేరు మీద పెదనందిపాడు లో విజ్ఞాన కేంద్రం నిర్మించి అనేక ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామమని తెలిపారు. దీనికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రముఖ విద్యావేత్త దాసరి శేషగిరిరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి పొందటానికి ఈ కుట్టు శిక్షణా కేంద్రం ఉపయోగపడుతుందని, దీనికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. నాయకులు కాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం మరిన్ని కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆశించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముద్దన రాఘవయ్య, పిఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య లు మాట్లాడారు. కార్యక్రమంలో నూతి సుబ్బారావు, విజ్ఞాన కేంద్రం సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, కాపు వెంకట సుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు, పి భువనేశ్వరి మర్రి లక్ష్మి, షేక్ షమీ, గారపాటి రమేష్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, దాసరి శేషగిరిరావు